మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అట్టహాసంగా చౌడేశ్వరి జాతర బండలాగుడు పోటీలు

**మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి**



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి

**పెబ్బేర్ జనవరి 30 ప్రభాతవార్త :** మన సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన బాధ్యత అని రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు అన్నారు. మూడు రోజుల పాటు సాగే పెబ్బేరు చౌడేశ్వరి జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జాతరలో పాల్గొన్న మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి చౌడేశ్వరి తల్లి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డ్ నందు ప్రతి సంవత్సరం లాగానే కొనసాగే అంతః రాష్ట్ర మేలుజాతి జంతు ప్రదర్శన, బండ లాగుడు పోటీలను స్వయంగా చెర్నకోల ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెబ్బేరు సంత నిర్వహణ, చౌడేశ్వరి జాతర నిర్వహణలో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిందని అన్నారు. రైతులకు ప్రజలకు పశు సంపద ఎంతో ముఖ్యమైనదని మేలుజాతి ఆవులను ఇక్కడ ప్రదర్శించడం హర్షనీయనమని అన్నారు. బండాలాగుడు ప్రదర్శనకు ప్రతి సంవత్సరం బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్న రావుల ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, మాజీ వైస్ చైర్మన్ కర్రేస్వామి, మండల అధ్యక్షుడు వనం రాములు ,జగన్నాథం నాయుడు, దిలీప్ రెడ్డి, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండలంలో
# 12 గ్రామాలు విలీనం

**ఇక నవాబుపేటకు 42 గ్రామపంచాయతీలే**

**నవాబుపేట,జనవరి 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో కొత్తగా చౌడపూర్ మండలము ఏర్పాటు కావడం జరిగింది. చౌడాపూర్ మండలంలో నవాబ్‌పేట మండలానికి చెందిన 12 గ్రామ పంచాయతీలు మరికల్ బంగ్రంపల్లి, కిష్టంపల్లి, చాకల్‌పల్లి, చిన్నమెగ్య తండా, కొత్తపల్లి, కొత్తపల్లి తాండ, కన్మన్ కాల్వ, లింగన్నపల్లి, మల్కాపూర్, పుర్సంపల్లి కూడిన 4 ఎంపీటీసీ స్థానాలు కేటాయించటం జరిగింది. ప్రస్తుతం నవాబ్‌పేట మండలములో కేవలము 42 గ్రామ పంచాయతీలతో కూడిన 15 ఎంపిటిసి స్థానాలు మిగిలాయి. మిగిలి ఉన్న 15 ఎంపిటిసి స్థానాల ముసాయిదా జాబితా అన్ని గ్రామ పంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో కూడా ప్రచురించటం జరిగింది. గ్రామాల ప్రజలకు మండల ఏర్పాటు గ్రామాల విషయంలో రేపటిలోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎంపిడిఒ కార్యాలయంలో వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చు.అభ్యంతరాలు తేది ఫిబ్రవరి 1 2 తేదీలలో పరిష్కరించబడతాయని తుది జాబితాను ఫిబ్రవరి 3 న ప్రకటించబడుతుందని ఎంపీడీవో జయరాం నాయక్, అధికారులు ఎంపీఓ భద్ర నాయక్ సమక్షంలో తెలిపారు.



జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

## గాంధీజీ జీవితం
# ప్రతి తరానికి స్ఫూర్తి

**యువకులు అహింస మార్గ నిర్దేశిక సూత్రాలను పాటించాలి**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 30 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి తరానికి స్పూర్తి అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన వనపర్తి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. మనిషి జీవితంలో అహింసను ఎక్కువ స్థాయిలో పాటించిన వ్యక్తి ఒక మహాత్మ గాంధీ ఒక్కరే ఉండవచ్చు అని తెలిపారు. అహింసను ఆచరించాలంటే గొప్ప నమ్మకం, ధైర్యం కావాలని అని, స్వాతంత్ర సమరంలో గాంధీ పాత్ర ఎనలేనిదని కీర్తించారు. స్వాతంత్ర సమరంలో దశ దశలుగా ఉద్యమాన్ని ఉదృతం చేయడంలో గాంధీ పాత్ర చాలా కీలకమైనదని వివరించారు. మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరించడం ఎంతో అవసరమని, యువకులు అహింస మార్గ నిర్దేశిక సూత్రాలకు అనుగుణంగా తమ వృత్తిని తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సెల్ అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బి .కృష్ణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, వనపర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్‌నాయకులు లాయర్ బాబా,వనపర్తి మండల మాజీవైస్ ఎంపీపీ సురేష్ ,సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగర్జున, అబ్దుల్లా, జానంపేట నాగరాజు, కరుణాకర్ రెడ్డి, విజయబాబు, రాము, వెంకటేష్, ఆసిఫ్ మియా తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జీ చిన్నారెడ్డి

# ఎన్నికల కోసమే దరఖాస్తులు

**420 హామీలను అమలు చేయాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్‌లో గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేవిధంగా చూడాలని మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను అయోమయంకి గురి చేసి అధికారంలోకి వచ్చి 420 రోజులు ఐనా హామీలు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది నాయకులు తప్ప ఎవరు రాష్టంలో సంతోషంగా లేరని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఒక మాట మంత్రులు ఒక మాట మాట్లాడుతున్నారని, రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రజలు ప్రభుత్వానికి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, సహకార సంఘము డైరెక్టర్ రవీందర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి బి. శ్రీనివాస్ గౌడ్

# మాదిగల గోడును ప్రపంచానికి చాటుదాం

- మాలలు స్వార్థంతో వర్గీకరణ అడ్డుకుంటున్నారు...
- యావత్ భారత్ మాదిగల వైపు ఉన్నది
- ఫిబ్రవరి 7న డప్పుల మోతతో హైదరాబాద్ దద్దరిల్లాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాది




సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ చేసిన ధర్మ యుద్ధం అంతిమ దశకు చేరుకుంది. ఏళ్ల తరబడి సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో వెనకబడ్డ మాదిగలకు యావత్ ప్రపంచం బాసటగా నిలిచింది. దేశాన్ని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాదిగల న్యాయమైన డిమాండే నని ప్రకటించింది. అంతిమంగా మాదిగలు విజయం సాధించారు. మాదిగలు సాధించిన విజయాన్ని అడ్డుకునేందుకు కొందరు స్వార్ధపరులు చూస్తున్నారు. ఏది ఏమైనా అంతిమంగా మాదిగలు విజయం సాధించడం తథ్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.గురువారం నాగర్‌కర్నూల్‌జిల్లా కేంద్రంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులో సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల గోడును ప్రపంచానికి చాటిందుకే హైదరాబాదులో లక్షడప్పులు గొంతులకార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాలల తమ స్వార్థంతో వర్గీకరణను అడ్డుకునేందుకు విఫల ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఎస్సీలలో ఉన్న 58 కులాలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని, ఒక్కమాలలే కుటీల కుతంత్రాలతో వర్గీకరణను అడ్డుకునేందుకు చూస్తున్నారని ఈ సందర్భంగా మాలలపై నిప్పులు చెరిగారు. యావత్ భారత్ దేశంతో పాటు తెలుగు ప్రజానీకమంతా మాదిగల వైపు ఉన్నారని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. మాదిగలు చేస్తున్న వర్గీకరణ ఉద్యమం సమంజసమని దశాబ్దాల కాలంగా మాదిగలు అన్యాయానికి గురయ్యారని మంద కృష్ణ మాదిగ పేర్కొంటూ ఏనాడు బయటకు రాణి అగ్రవర్ణ సమాజం మొత్తం మాదిగలకు బాసటగా నిలుస్తున్నారని సందర్భంగా గుర్తు చేశారు. వైశ్య బ్రాహ్మణులు సోదరీమణులు సంఘీభావం తెలపడం మాదిగల డిమాండ్ ఎంత న్యాయమైనదని పేర్కొంటూ రెడ్లు, కురుమ బీసీ సమాజం కూడా మాదిగలకు మద్దతుగా నిలిచారని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. అగ్రవర్ణ సమాజంతో పాటు ప్రతి రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ జరగాలని కోరుకుంటున్నా కోరుకుంటున్నారని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ పోరాటం సందర్భంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వేసిన ఉషా మేహరా కమిషన్ సదనంతరం వేసిన రామచంద్ర కమిషన్ అన్ని వర్గీకరణ సమంజసమేనని వర్గీకరణ చేయాలని మాదిగలది న్యాయమైన డిమాండనీ తేల్చాయని మందకృష్ణ పేర్కొన్నారు. వర్గీకరణపై వేసిన కమిషన్లన్నీ మాదిగలకే మద్దతు ఇచ్చాయి.

**ఫిబ్రవరి 7న డప్పుల మోతతో హైదరాబాద్ దద్దరిల్లాలి**

ప్రతి కులానికి ఒక వాయిద్యం ఉంటుందని ప్రతి దేశంలో ఒక సాంప్రదాయ వాయిద్యం ఉంటుందని ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ పేర్కొంటూ మాదిగల అస్తిత్వం ఆత్మగౌరవానికి ప్రతిగా ఉన్న డప్పులు డప్పుకున్న సత్తాను ప్రపంచానికి తెలిపేందుకే ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమం చేపడుతున్నామని ఈ సందర్భంగా అన్నారు. లక్ష డప్పులతో హైదరాబాద్ దద్దరిల్లాలని మాదిగల డిమాండ్ ఎంత న్యాయమైనదో దేశానికి మొత్తం చాటి చెప్తామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మంగివిజయ్, నిరంజన్, జెట్టి ధర్మరాజు, దశరథం డప్పు కళాకారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలు రేటు తగ్గించాలి

**సరైన సమయంలో టీకాలు వేయాలి**

**శిశు మరణాలపై సమీక్షా**

**సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త :** శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో శిశుమరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. శిశు మరణాలు తగ్గించుటకు గాను స్త్రీ గర్భవతి గా ఉన్నప్పటి నుండి జాగ్రత్తలు తీసుకోవాలని, మేనరికపు వివాహాలు చేసుకోక పోవటం మంచిదని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క గత కాన్పుల వివరాలు తీసుకోవాలని, రక్త పరీక్షలు నిర్వహించి వారి యొక్క స్థితిగతులను అంచనా వేసి నాణ్యమైన పోషకాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలను సంప్రదించాలని, గర్భిణీ స్త్రీలను చెకప్ చేసి సరైన సమయానికి వైద్యం అందించాలని డాక్టర్‌లకు సూచించారు. పుట్టిన పిల్లలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించాలని, పాలు పట్టే విధానం బాలింత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి అంగన్ వాడీలు,ఆశాలు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.కృష్ణ,జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారిణి డా. పద్మజ, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ డా. శ్రీధర్‌రెడ్డి, స్త్రీ వ్యాధుల నిపుణులు, పి.హెచ్.సి.డాక్టర్‌లు పాల్గొన్నారు.




సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# అమరులకు ఘన నివాళి




మౌనం పాటిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త :** అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరులైన వారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.అర్.ఓ కె.వి.వి.రవి కుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.

# విద్యాభివృద్ధి లక్ష్యంగా డిజిటల్ పుస్తకాల పంపిణీ : ఎమ్మెల్యే



డిజిటల్ పుస్తకాల పంపిణీ అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త :** మఖ్తల్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లుగా మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. గురువారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని గాంధీచౌరస్తాలో గాంధీవర్ధంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పట్టణ సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా తయారు చేసినటువంటి డిజిటల్ టు డి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మహబూబ్‌నగర్ మఖ్తల్ నియోజకవర్గం పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలను అందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సదుద్దేశంతో పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రతినిత్యం పాఠశాల విద్యార్థులు సైతం స్మార్ట్‌ఫోన్లు చేతపట్టుకుని కాలయాపన చేస్తున్నారని అలా కాకుండా అదే స్మార్ట్ ఫోన్లో డిజిటల్ పాఠాలు వింటూ భవిష్యత్తుకు బట్టలు వేసుకునే విధంగా విద్యార్థిని విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఒక్కో విద్యార్థికి నాలుగు పుస్తకాలు చొప్పున పంపిణీ చేసి వారి తల్లిదండ్రులకు కూడా ఎమ్మెల్యే సూచిస్తూ అనునిత్యం విద్యార్థిని విద్యార్థులు డిజిటల్ పాఠాలు విని విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల విద్యాధికారి బాలరాజు ,కల్లుగీత పారిశ్రామిక విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్ ,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి, గంగాధర్ గౌడ్ ,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, మఖ్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్, ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు ,మండల నాయకులు మనివర్ధన్ రెడ్డి ,నాగేష్ ,శ్రీనివాసులు ,వెంకటన్న ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**



తాగునీటి అంశంపై అధికారులతో వెబెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 30 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామాల్లో తాగునీటి అంశంపై మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్దతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవాలని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా, తాగు నీటి వృధాను అరికట్టి, నీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ సురేష్, మిషన్ భగీరథ ఈఈ మెగా రెడ్డి, డి ఎల్ పి ఓ రఘునాథ్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీఓ లు, ఎంపి.ఒ లు, డి. ఈ లు, ఎ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసా ఇవ్వాలి

**క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించి**

**బాధితులకు న్యాయం చేయాలి**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**ఏఎస్సైలకు, హెడ్ కానిస్టేబుల్ లకు సమీక్షా**

**నిర్వహించి దిశానిర్దేశం చేసిన ఎస్పీ**



సమీక్షా నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ

**వనపర్తి క్రైమ్ జనవరి 30 ప్రబాతవార్త :** పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులు గురించి, క్రమశిక్షణ తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. మీరు పోలీస్ కాక పొతే బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలను ఆదరించాలని. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మ గౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని

– మిగతా2లో..



సమావేశంలో పాల్గొన్న ఏఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్లు

# నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు

**దుందుభి వాగుపై ప్రైవేట్ బ్రిడ్జి నిర్మాణం,**

**వనమోనిగూడ గ్రామ పరిధిలోని కుంటలో**

**బఫర్ జోన్‌లో ఇంటి నిర్మాణం**



దుందుబి వాగుపై ప్రైవేట్ బ్రిడ్జి

**బాలానగర్, జనవరి 26 ప్రభాతవార్త :** బాలానగర్ మండల ఇరిగేషన్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. మండల పరిధిలోని గుండేడు గ్రామ శివారులలో ప్రైవేటు వెంచర్ కొరకు దుందుభి వాగుపై ప్రైవేట్ బ్రిడ్జి నిర్మాణం చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తయ్యేంత వరకు కూడా ఇరిగేషన్ అధికారులకు సమాచారం లేకపోవడం శోచనీయం. ఈ నిర్మాణంపై ఇరిగేషన్ అధికారి ఆంజనేయులును వివరణ కోరగా, బ్రిడ్జ్ నిర్మాణం కొరకు అర్జీ పెట్టుకున్నారు కానీ, తాము పర్మిషన్ ఇవ్వలేదని, తమకు కంప్లైంట్ వచ్చాక వచ్చి చూస్తే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయి ఉందని, అందుకే బ్రిడ్జి నిర్మాణంపై మండల తహసిల్దార్‌కి, ఎస్సైకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని వనమూనిగూడ గ్రామ పరిధిలో గల కుంటలో బఫర్‌జోన్‌లో ఇంటి నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం కూడా పూర్తి కావస్తున్న ఇరిగేషన్ అధికారులు మాత్రం తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్పడం శోచనీయం.ఈనిర్మాణంపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా, నిర్మాణ పనులు ఆగకపోవడం గమనార్హం.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలలో సిసి కెమెరాలకు మినహాయింపు ఇవ్వాలి

**వనపర్తి క్రైమ్ జనవరి 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్య సంఘం (టిపిజెఎంఏ) నిర్ణయం మేరకు వనపర్తి జిల్లా కమిటీ గురువారం వనపర్తి ఇంటర్ విద్యాధికారికి ఫిబ్రవరి 3వ తారీకు నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలలో సిసి కెమెరాలను ఈ విద్యాసంవత్సరం అమర్చలేమని జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల సంఘం అధ్యక్షుడు



జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేట్ కళాశాలల యజమాన్యం

అంబటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ కార్యదర్శి సిసి కెమెరాలు లేకుంటే పరీక్ష కేంద్రాలను రద్దు చేస్తాననడం చాలా బాధకరమని, ఇది బోర్డ్ కార్యదర్శి కార్పొరేట్ కళాశాలలపై ఉన్న కోపంతో అకస్మాత్తుగా నిర్ణయం తీసుకోవడం సరి కాదని, సిసి కెమెరాలలో ఇంత తక్కువ వ్యవధిలో అమర్చుటకు వీలు కాదని ఇది ఆర్థిక భారంతో కూడుకున్నది, ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాల నుండి విద్యార్థుల స్కాలర్ షిప్ లను విడుదల చేయనందున జిల్లాలలోని కళాశాలలు అన్ని ఎంతో ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నవి కావున ఇప్పుడు ఇది సరైన నిర్ణయం కాదని అన్నారు. అనంతరం వనపర్తి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి బన్నూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడిసిన్, గ్రూప్, సివిల్ సర్వీసెస్, వంటి ప్రొఫెషినల్ పరీక్షలకు లేనటువంటి సిసి కెమెరాలు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు పెట్టడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్య సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పి. జగదీశ్వర్ మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలో సిసి కెమెరాలు పెట్టడం వలన విద్యార్థులు భయందోళనకు, మానసిక ఒత్తిడికి గురి అవుతారని గత సంవత్సరం లాగానే పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని కళాశాలల యజమాన్య సభ్యులు డాక్టర్ వరప్రసాద్ రావు, దైవదీనం, భాస్కర్, వెంకటరమన, రాము, మధు, రాజేశ్వర్, విజయ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పామిరెడ్డి పల్లె గ్రామంలో పంటలపై రైతులకు అవగాహన

**అమరచింత జనవరి 30 ప్రభాతవార్త :** అమరచింత మండలం లోని పామిరెడ్డి పల్లె గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అరవింద్ మాట్లాడుతూ, రైతులు తమ పంట పొలాలలో రసాయనిక ఎరువులు వాడడం వల్ల పంట దిగుబడి తగ్గిపోతుందని ప్రతి రైతు సేంద్రీయ ఎరువులను వాడడం వల్ల రైతులకు పంట దిగుబడి పెరుగుతుందని ఆయన రైతులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్, రైతు భరోసా, రైతు భీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. అలాగే కొత్తగా భూమి పోస్ బుక్కులు పొందిన రైతులు ఈనెల 31 వరకు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ ఓ శివకుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**వనపర్తి క్రైమ్ జనవరి30 ప్రభాతవార్త:** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు గురువారం వనపర్తి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ తరపున వనపర్తి జిల్లా కలెక్టర్‌ని కలిసి దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న పే స్కేల్,మూడునెలలు జీతాలు ఒక సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న అడ్మిన్ బిల్లులు వెంటనే చెల్లించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఉపాధి హామీ ఉద్యో గులు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి వెంటనే న్యాయం చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బాలయ్య ఏపీఓ, ఉపాధి హామీ ఉద్యోగులు రాములు, ఏపీఓ ముకిద్, టిఏ నాగేష్, బిఎఫ్ టి వెంకటయ్య, హెచ్ఆర్‌టిఏ లు, సుజాత, మహేశ్వరి ,అరుణ, గోవిందు ,పార్వతి ,సిఓలు, రామస్వామి, సిరాజ్, కవిత, డిఆర్‌డిఏ, శ్రీనివాస్ రావు, వెంకట్ రాములు, ఏవిఓ, రాయిముద్దీన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి సన్మానం

**అమరచింత జనవరి 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జాన్ వెస్లీ ని గురువారం అమరచింత మండల సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య భవనంలో ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం అమరచింత మండల కార్యదర్శి, జిఎస్ గోపి,సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్, ఆర్ఎన్ రమేష్ మాట్లా



సుందరయ్య భవనంలో జాన్ వెస్లీని సన్మానిస్తున్న దృశ్యం

డుతూ, సంగారెడ్డిలో జరిగిన సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభల లో అమరచింత వాసి కామ్రేడ్ జాన్ వెస్లీ ,సిపిఎం రాష్ట్ర నూతన రాష్ట్ర రథసారధిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ కి, సిపిఎం జాతీయ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం నూతన రథసారధి కామ్రేడ్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బలోపేతం అవుతుందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు.సిపిఎం నాయకులు బుచ్చన్న, రాఘవేంద్ర,చింతకుంట వెంకటేష్,యుగంధర్,కమ్మరివెంకటేష్, మహేందర్, నరసింహ ఉన్నారు.

## రెమ్యునరేషన్, సిసిఎల్ఎస్ మంజూరు చేయాలి

**డిఇఓకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌టియు**

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్, సిసిఎల్ఎస్ మంజూరు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం జిల్లా అధ్యక్షుడు మురళీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావులు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం నవంబర్ 6 నుంచి నెల ఆఖరు వరకు ఉపాధ్యాయులు సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించారని, రెండో శనివారం, గురునానక్ జయంతి,3 ఆదివారాలు (10,17,24.11.2024) మొత్తం 5 సాధారణ సెలవులలో పని చేసినందుకు సంబంధిత ఉపాధ్యాయులందరికి 5 సిసిఎల్ఎస్ మంజూరు చేయాలని పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అందజేశారు.

## కొత్తకోటకు ఎస్‌డిఎఫ్ నిధులు విడుదల

**కొత్తకోట జనవరి 30 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీలోని వివిధ కుల సంఘాలకు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి సహకారంతో ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు అయినట్లు సీడీసీ చైర్మన్ గొల్లబాబు తెలిపారు. గురువారం కొత్తకోటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రజక కమ్యూనిటీ హాల్ కు 5 లక్షలు, యాదవ కమ్యూనిటీ హాల్ కు 4 లక్షలు, సాగర సంగం బిల్డింగ్ నిర్మాణానికి 9 లక్షలు, వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పని చేస్తుందని కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి ఓ అడుగు వేసిందని తెలిపారు. నిధులు విడుదల కృషి చేసిన దేవరకద్ర శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయోజ్, మండల అధ్యక్షులు బీమపల్లి, మాజీ జడ్పీటీసీ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస రెడ్డి, మిషేక్, మోహన్ రెడ్డి, సంధ వెంకటేష్ ,జెసిబి రాములు, శంకర్ యాదవ్ ,మైనారిటీ లీడర్ సలీం ,హెజాజ్ అలీ, వార్డు సభ్యులు మాజీ పి రామ్ మోహన్ రెడ్డి ,కృష్ణ, శాంతయ్య, ఏసుబాబు, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్, మొద్దు నవీన్, దిలీప్ ,ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు ముస్తఫా ,ఆర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం రోజు మున్సిఎల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ప్రభుత్వ అతిథి గృహాలలో కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని



రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ కోసం రాజకీయాలకతీతంగా ప్రస్తుత శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, శ్రీధర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కొత్త బయో శేఖర్ ,జానకి రాములు, రామకృష్ణ ,చిన్నయ్య ,గడ్డమీద శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్వర చికిత్సతో అంగవైకల్యాలను నివారించవచ్చు

- మహాత్మా గాంధీ వర్ధంతి రోజును జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా సైతం పాటిస్తాం
- ఐ.డి. ఒ.సిలోని సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ
- ఏదైన ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలు చేస్తాం
- భారత స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ బాపూజికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన అనంతరం కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**వనపర్తి టౌన్ జనవరి 30 ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో సత్యాగ్రహాలు, పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన పూజ్య బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాపూజీ కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించే వారని, కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుంది కానీ ఇది ఒకరి నుండి ఒకరికి సంక్రమించదని వారి పట్ల సమాజంలో ప్రేమ అభిమానం చూపించాలని బాపూజీ ప్రచారం చేసి వారికి ఆశ్రయం కల్పించారన్నారు. అందుకే మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంగా సైతం పాటిస్తామని తెలియజేశారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ధాన్యం కోట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఐ.డి. ఒ. సి లోని సిబ్బంది అందరితో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు. నా కుటుంబంలో లేదా పొరుగువారిలో వారిలో లేదా సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి, వాటిని తాకినప్పుడు లేదా వాటిపై నొప్పి కలిగించనప్పుడు తెలియక పోయినట్లైతే, లేదా కుష్టువ్యాధి కారణంగా కనిపించే అంగవైకల్యము ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహిస్తానని వారి నివాసానికి సమీపంలో ఉన్న ఏదైన ప్రభుత్వ సంస్థ నుండి పూర్తి చికిత్స తీసుకొనేలా సూచనలిస్తానని మహాత్మాగాంధీ వర్ధంతి రోజు కార్యక్రమంలో నేను ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు. నా సొంత కుటుంబం సభ్యుల లాగా భావించి, వారికి నేను ప్రేమతో చికిత్స చేస్తానని ఏ విధమైన వివక్షత చూపకుండా వారి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా శ్రద్ధతో చికిత్స అందిస్తాను. కుష్టువ్యాధి పూర్తిగా నయమవుతుంది. సత్వర చికిత్స వలన అంగవైకల్యాలను నివారించవచ్చు. కుష్టువ్యాధి సోకిన వ్యక్తులపై వివక్షత చూపరాదు, కుష్టు వ్యాధికి సంబంధించిన ఇలాంటి సందేశాలను సమాజంలో వ్యాప్తి చేస్తానని చెప్పారు. మహాత్మగాంధీ కలలు కన్న విధంగా, సమీప భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదు

**గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**గద్వాల టౌన్ జనవరి 30 ప్రభాతవార్త :** డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి.మాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీవిగ్రహానికి వినతిపత్రం సమర్పణ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతు నాయుడు, కురువ విజయ్ కుమార్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు,వైఫల్యాలను ఎండగట్టాలి అని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యాచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తామంటే ఊరుకోబోమని స్పష్టం చేశారు. అధికార పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామని, ఆ పార్టీ మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేసేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, శ్రీరాములు, పచ్చర్ల శ్రీనివాసులు, బీచుపల్లి, పరశురాముడు, తిమ్మప్ప గౌడ్, ముని మోర్య, శ్రీనివాస్, ఆటో ముక్బాల్, నక్క రవి, కురువ బజారి, వీరేష్ గౌడ్, గంగాధర్, ఆంజనేయులు, హనుమన్న, ఆఫ్రిద్, బషీర్, కామేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, బిఆర్ఎస్‌వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలి : హనుమంతు

**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రోజు ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలోనే మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 26 వేల రూపాయల వేతనాలు చెల్లించాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం మూలంగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతినెలా మున్సిపల్ కార్మికుల నుండి పిఎఫ్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం జమ చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు వైద్య సదుపాయాలు కల్పించి కార్మికుల జీవితాలను మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా తక్షణమే లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు ప్రసాద్, రాజు, మున్సిపల్ కార్మికులు వెంకటన్న, రేణుకమ్మ ,అనురాధ తదితరులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనగా అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.




మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

## నేటి మన స్వాతంత్రం స్వేచ్ఛ ఆనాటి వీరుల త్యాగఫలం

**గాంధీజీ 77 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ జనవరి 30 ప్రభాతవార్త :** భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీజీ 77వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి మన స్వాతంత్రం మన స్వేచ్ఛ ఆనాటి వీరుల అసమాన త్యాగఫలం, మహానుభావుల మహా ప్రసాదం, దేశ స్వాతంత్ర్యం కొరకు త్యాగాలు చేసిన అమర వీరులకు మనం ఎల్లవేళ లా స్మరిస్తూ వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ మన జీవితంలో ప్రధానాంశాలు అంశాలుగా ఉండాలని సూచించారు. దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పొరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నేడు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూనికేషన్ ఎస్సై, అతీక్ సూపరిండెంట్లు, ఇంతియాజ్, రాజవర్ధన్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ

## సన్మానాలు, సలాములు కాదు కార్మికుల జానెడు కడుపు నింపండి : టియుసిఐ జిల్లా అధ్యక్షుడు

**మక్తల్ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (రి .నెం.హెచ్ 96 అనుబంధం టి యుసిఐ) ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా జి. రాజు అధ్యక్షత వహించగా యస్. కిరణ్ టియుసిఐ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి , కొలిమి రాములు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్‌పై పని చేస్తున్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయినా నేటి కాలంలో మున్సిపల్ కార్మికులు మలమూత్రాలు అపరిశుభ్రమైన గుంతల్లో దిగి శుభ్రం చేస్తూ ఊపిరాడక శవాలుగా మిగిలిపోతున్నారని అన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఖాదర్ ఖాన్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగన్న, ఆశన్న,రవి,బండారి బాలు, జి. కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్,డి నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆలయ నిర్మాణానికి విరాళం

**ఆత్మకూరు జనవరి 30 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆత్మకూరు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో 50వేల రూపాయల విరాళాన్ని అందజేసినట్లుగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ విలేకరులకు తెలిపారు.గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆలయ నిర్మాణానికి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ మేరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మతో మాట్లాడి గుడి నిర్మాణం పూర్తయ్యేందుకు చీరలు తీసుకుంటామని తెలిపారు. ఆంజనేయస్వామి ఆలయ నిర్వహకులు చంద్రశేఖర్‌రెడ్డికి 50 వేల రూపాయల విరాళా న్ని అందజేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిజె పి నాయకులు మల్లేష్ రావు, హరీష్ రావు , నీలారెడ్డి తదితరులతో పాటుగా పలువురు గ్రామ ప్రముఖులు పెద్దలు ఉన్నారు.

## విద్యార్థినులకు వైద్య పరీక్షలు

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల వెల్టూరు విద్యార్థులకు గురువారం ఉప్పునుంతల ప్రాథమిక వైద్యాధికారిణి డా.స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్యపరీక్షలు అందించి ఉచితంగా మందులు పంపించారు. పాఠశాలలో మెడికల్‌క్యాంపు నిర్వహించి విద్యార్థినులకు పరీక్షలతో పాటు వైద్య సేవలు అందించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు.ఈ మెడికల్ క్యాంపులో వైద్య అధికారిణి డా.స్వప్నతో పాటు,ప్రిన్సిపాల్ యామిని, ఎంఎల్ హెచ్‌పి నవ్య,హెల్త్ అసిస్టెంట్ జగదీష్, జయశీల తదితరులు పాల్గొన్నారు.

## సంగం బండ హై లెవెల్ కెనాల్ కొరకై భూసేకరణ



భూసేకరణ చేస్తున్న అధికారులు

**కృష్ణ,జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు సుమారు పది సంవత్సరాల క్రితం సంగం బండ హై లెవెల్ కెనాల్‌కు భూ సేకరణ కొరకై కృష్ణ మండలం, గుడేబల్లూరు గ్రామంలో డబ్బులు తీసుకోబడిన రైతుల భూ సర్వేను తహశీల్దార్ బి. వెంకటేష్ రెండవ రోజు కొనసాగించారు. సర్వే భూసేకరణ పూర్తి అయిన రైతుల భూములను పంచనామా నిర్వహించి, ఇరిగేషన్ శాఖకు అప్పగిస్తామని తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు.

## శ్రీ కృష్ణ ఆలయానికి విరాళాలు సేకరణ

**కొత్తకోట జనవరి 30 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ శివారులో అతి సుందరంగా ముస్తాబావుతున్న శ్రీ కృష్ణ ఆలయ విగ్రహాల ప్రతిష్టకు కొత్తకోట శ్రీకృష్ణ కమిటీ సభ్యులు భారీగా విరాళాలు సేకరించారు. కీర్తిశేషులు పొగాకు బసమ్మ, జంబులింగం దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కొరకు 3,00,116 రూపాయలు, అదేవిధంగా లక్ష్మన్న రమా, రవీందర్ రెడ్డి శ్రీ కృష్ణ ఆలయానికి స్వంత ప్లాట్‌ను విరాళంగా అందజేశారు. అదేవిధంగా మొద్దుబాబు దంపతులు 50116రూపాయలు అందజేశారు.ఆలయకమిటీ సభ్యులు తిమ్మన్న యాదవ్, సత్యం యాదవ్, పెంటన యాదవ్, శివన్న, తిమ్మన్న యాదవ్, బాలకొండయ్య, సాయిలు యాదవ్, హన్మంత్ యాదవ్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**నవాబుపేట, జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారూరు మల్లారెడ్డి పల్లె గ్రామంలో శంబ్ కార్ప్ సోలార్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. సోలార్ ప్లాంట్ షెంబ్ కార్ప్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని,గ్రామీణ ప్రాంతాల వాసులకు,చుట్టుపక్కల పేద ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించేందుకు ముందుకు రావడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, జనరల్,బీపీ, షుగర్,గైనకాలజీ,ఆర్థో ఈసీజీ,ఈఎన్ టీ వంటి సేవలను ఉచితంగా నిర్వహించారు. రోగులకూ కవలసిన మందులు కూడా సరఫరా చేశారు.

## స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసా ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చెప్పారు.పోలీసుశాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్‌కు, మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి వినతి

■ 420రోజులైన 420హామీలు కాంగ్రెస్ నెరవేర్చలేదని

మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

■ వినూత్న రీతిలో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి



మహాత్మాగాంధీకి వినతిపత్రం సమర్పిస్తున్న టిఆర్ఎస్ నాయకులు



గాంధీ విగ్రహానికి వినతిపత్రంఅందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గురువారం వినూత్న రీతిలో నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి 420రోజులైన ఎన్నికల ముందు ఇచ్చిన420హామీలు నెరవేర్చలేదని మహాత్మా మన్నించు..చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అనే నినాదాలతో కూడిన వినతిపత్రాన్ని భూత్పూర్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి సమర్పించారు.అంతకు ముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం ముందు నిరసన తెల్పుతూ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మనెమోని సత్యనారాయణ,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు మేకల సత్యనారాయణ,సత్తూర్ చంద్ర శేఖర్ గౌడ్,మొల్గర నర్సింహులుగౌడ్,గద్దం యాదయ్య,రాము రాథోడ్,నరేష్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,ఆకులవెంకటయ్య,సత్తూర్ అశోక్ గౌడ్,గద్దం ప్రేమ్ కుమార్,గద్దం రాములు ,రామకృష్ణ,సత్తూర్ రాకేష్‌గౌడ్,పులగుర్ల మల్లేష్ ,మండి ఆటో వెంకటయ్య,దొబ్బలి శ్రీశైలం, కర్వెన బాల్‌రెడ్డి,మొల్గర శేఖర్‌గౌడ్,బీక్యా నాయక్,మొహ్మద్ ఆహ్మద్,వెల్కిచర్ల నాగయ్య,ఎండి షేక్ యాసిన్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,మొహ్మద్ సాకిర్,సత్తూర్ తిరుపతయ్య గౌడ్,మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట జనవరి 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో 420 హామీలు ఇచ్చి నేటికీ 420 రోజులు అవుతుందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చ లేదని మాజీ జడ్పీటీసీలు వామన్‌గౌడ్, విశ్వేశ్వర్‌లు అన్నారు. గురువారం కొత్తకోటలోని చౌరస్తాలో గాంధీ విగ్రహానికి 420 హామీలతో కూడిన పత్రాన్ని బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మీరు ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. మీ హామీల పట్ల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల వల్ల అధికారంలోకి వచ్చాము కానీ ఇప్పుడు అవి నెరవేర్చ లేకపోతున్నామని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ వైపు మొగ్గు చూపుతున్నారని స్వయంగా వాళ్లే చెప్పారని తెలిపారు. కొత్త కోటలో ఉన్న కాంగ్రెస్ నాయకులు చెవులు లేవా, లేక కండ్లు లేవా ఓ సారి మీ నాయకుల ను అడగండి మీ ప్రభుత్వంపై ఎలాంటి స్పందన ఉందో మీకే తెలుస్తుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారానే ఇంత అభివృద్ధి జరిగిందని ఇప్పటి వరకు మీ ఎమ్మెల్యేలకు ఎన్ని నిధులు విడుదల అయ్యాయో అవి ఎక్కడ ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే మీకు తగిన బుద్ది చెప్తారని చెప్పారు. ముందుగా గాంధీ వర్ధంతి సంద ర్బంగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక,మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబురెడ్డి, గాడిల ప్రశాంత్, కొండారెడ్డి, అయ్యన్న, ఆకుల శ్రీను,శ్రీనుజీ, గంగాధర్, నెహ్రూ, సత్యం యాదవ్, చాపల భాస్కర్, హోటల్ రాజు, బక్క గోవర్ధన్, నక్కల శాంతన్న, జంగిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ లోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మా అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని అన్నారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారుకు 420 హామీలు అమలు చేసే విధంగా ఆ మహాత్ముడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నాంఅన్నారు. రైతు సమితి మాజీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, చిన్నారెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్ రావు, రాజేందర్ గౌడ్ జగదీష్, ఐలా రవీందర్ రెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వంశీ ,గోపి నాయక్,అనిల్ గౌడ్,రాజు నాయక్, ఇదిరాంబాగ శీను నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు.

**కోయిలకొండ, జనవరి 30 ప్రభాతవార్త:** గురువారం రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రమైన కోయిలకొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్బంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 420 రోజులు పూర్తి అవుతున్న రోజుకొక కొత్త హామీలను ఇస్తూ 420 హామీలైన నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మభ్య పెట్టే ప్రకటనలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళ్లు తెరవాలని జాతిపిత గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు విజయ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, షమీం, నాయకులు మల్లయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,డి.నారాయణగౌడ్, జి.రాజ్ కుమార్, కె.రాజు,టీవీ ఖాజా,లక్ష్మినారాయణ గౌడ్, టి.రాములు,నాగేష్, వాసు,పులి నరసింహులు,కురుమయ్య, సతీష్, శివ,అప్పి, జి. బాలరాజ్, ఆనంద్, ఆంజనేయులు, వెంకట్ నాయక్, శేఖర్ పాల్గొన్నారు.



కొత్తకోటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మద్దూర్ ఎస్సైగా విజయ్‌కుమార్

**మద్దూర్, జనవరి 30 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల ఎస్సైగా విజయ్ కుమార్ పదవి బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఈయన గద్వాల పోలీస్ స్టేషన్ నుంచి మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు మద్దూరు మండల ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటారని ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన నిర్బయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన మద్దూరు మండల ప్రజలను కోరారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, రాజోలి,మానవపాడు మండలాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1లక్ష 79వేల 500 వందల చెక్కులను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తా

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** ఆలయ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సాయం చేసిన తమ పూర్వీకులు చూపిన బాటలో నడిచి ఆలయ అభివృద్దే పరమావధిగా పనిచేస్తానని ధర్మకర్తల మండలి చైర్మన్ మనుసాని విష్ణు మూర్తి అన్నారు. పాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ధరకర్తల మండలి చైర్మన్‌గా గురువారం ఆలయ సన్నిధిలో పదవి ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు. గ్రామస్తులు, దేవాదాయశాఖ అధికారులు, కుటుంబీకుల సహకారంతో దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చి పాలమూరు తిరుపతిగా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిల సహకారంతోఆలయాన్ని అన్ని విధాలఅభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సుమలత దంపతులు, మాజీ సర్పంచ్ దంపతులు లావణ్యానాగరాజు దంపతులు, మాజీ చైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి, ఈవో చిలుకూరు రంగారావు,మాజీ సభ్యులు గాడి సురేందర్, గందం వెంకటేశ్వర్లు, సొప్పరి బాలస్వామిలు, జగదీష్, రవీందర్‌రెడ్డి, అర్చకులు రామానుజాచార్యులు, చక్రపాణి, జయంత్, శుక్లాలు సిబ్బంది బాబయ్య శివ ఘనంగా సన్మానించారు.

## బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలి

**పాన్‌గల్ జనవరి 30 ప్రభాతవార్త:** గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత, కలిగి ఉండి బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో రిజర్వ్ బ్యాంక్ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ సేవలపై పూర్తి అవగాహన కలిగి ఆర్థికంగా బలోపేతం చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపిఎం సక్రు నాయక్ మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి, చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలనుఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పిఎంఎస్‌బివై,పిఎంజెజెబివై మీరు,మీయొక్క పిల్లలు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థు లకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకో వడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం,మహిళలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అమ్మాయిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

**చిన్నంబావి, జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో ప్రతినెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం పరిపాటని అందులో భాగంగా, అమ్మాయిపల్లి గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనం, హోటల్ లలో రెండు గ్లాసుల పద్దతి పాటిస్తున్న, దేవాల్నయ లోకి రానివ్వకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్, రెవిన్యూ సిబ్బందికి గాని ఫిర్యాదు చేయాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, దళితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు గంటపాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రిలోని పీపీ యూనిట్‌కి వెళ్లి ఏఎన్‌సి రిజిస్ట్రేషన్, వాక్సినేషన్ గురించి మెడికల్ అధికారి బాలాజీని అడిగి తెలుసుకున్నారు. తర్వాత బ్లడ్ బ్యాంక్‌లో నిల్వ ఉన్న రక్త నిల్వల రిజిస్టర్లను పరిశీలించి, బ్లడ్ బ్యాంకులో ఎంతమంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన బ్లడ్ ప్యాకెట్లను చూసి, ఏ ఏ బ్లడ్ గ్రూప్ రక్తం అందుబాటులో ఉందని అడిగారు.కాల పరిమితి దాటిన వాటిని ఉపయోగించ వద్దని ఆదేశించారు. ప్లేట్ లెట్ల ప్యాకెట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ తీసే విభాగంలో యంత్రాన్ని చూసి పని చేస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔట్ పేషంట్ విభాగంలో రోజుకు ఎంతమంది రోగులు వస్తుంటారని కంప్యూటర్ లో రోగుల పేర్లను చూశారు. ఇన్ వార్డుకి వెళ్లి అక్కడ చికిత్స పొడుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. బెడ్లపై దుప్పట్లను ఎప్పటికప్పుడు మార్చాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును, ఎక్స్ రే, ఐసిటిసి విభాగాన్ని చూశారు. అలాగే వెనక వైపు గల మెటర్నటి వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. చివరగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. సౌభాగ్యలక్ష్మి, డా. మల్లికార్జున్, డా. మోహన్ ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా నారాయణ పేట మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిని సందర్శించినప్పుడు జిల్లా ఆసుపత్రిలోని 8 విభాగాలను మెడికల్ కళాశాల కింద అంతస్తులోకి మార్చే విషయంపై చర్చించారు. అయితే ఆసుపత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు ఎవరిపై పడుతుందోనని భయాందోళన పరిస్థితి నెలకొందని, ఆస్పత్రి భవనం మరమ్మతు పనులు చేసే వరకు మెడికల్ ఆసుపత్రిలోనే అన్ని విభాగాలను మార్పు చేసి ఇక్కడ మాత్రం ఏంసీహెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని కొనసాగించాలని వైద్యులు మోహన్, మల్లికార్జున్ కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ ముందుగా ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాలను అమలు చేయాలని, మరమ్మ తు పనులకు ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని సూచించారు. అయితే మెడికల్ కళాశాల పర్యవేక్షణలోనే ఆసుపత్రి నడుస్తోందని, ఇంకా టెకెన్ ఓవర్ కాలేదనే విషయాన్ని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని అంశాలతో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని సందర్బంగా కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. అంతకు ముందు ఉదయం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు.

## రైతులను కాలయాపన చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డి

**గద్వాల టౌన్ జనవరి 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ పథకాల పేరుతో రైతులను, ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారనీ జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. మల్దకల్ మండల కేంద్రం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులందరికి 2 లక్షల రుణ మాఫీ, రైతు భోరోసా కింద ఎకరాకు రూ. 15000/- అని వరి కి 500/- బోనస్ అని ఇప్పుడు తీరా చుస్తే సగం మంది రైతులకూడా రుణ మాఫీ చేయలేదని మండిపడ్డారు. రైతు భరోసా ఐతే చాలా దారుణంగా 2విడుతలు పూర్తిగా ఎగురగొట్టి 3వ విడుత మండలం ఒక గ్రామం,అదికూడా ఎకరాకు కేవలం 6000/- మాత్రం ఇస్తున్నారు. ఈ రకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందనీ, అదే విధంగా అన్ని రకాల వరికి 500/- బోనస్ అని కేవలం సన్న వరికి మాత్రమే ఇస్తామని మాట తప్పారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పక్ష పాతి అని పీఎం కిసాన్ ద్వారా చిన్న రైతులందరికి 600/-యూరియా కు 2300/ డిఏపి కి 2500/- కాంప్లెక్స్ ఎరువులకు 1700/- ఇలా అన్ని రకాల ఎరువులకు భారీగా సబ్సిడీ ఇస్తున్నారన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టు బాటు ధర, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన వంటి పథకాలు ఇచ్చి రైతులను కాపాడుతున్నారు అని జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామ ఆంజనేయులు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, మండలం బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ దామ నాగరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రెడ్డప్ప, గోకరి, ఈరన్నగౌడ్,లక్ష్మన్‌గౌడ్, లడ్డు వెంకటేష్, విజయ్‌గౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

**కొత్తకోట జనవరి 30 ప్రభాతవార్త :** బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, వారికి అన్ని రంగాల్లో రాణించే విధంగా సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి కే.సుధారాణి పేర్కొన్నారు. కొత్తకోటలోని అంగన్వాడి సెక్టార్ మీటింగ్ లో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు బేటి బచావో బేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధచట్టం పైన అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి కే.సుధారాణి హాజరై మాట్లాడారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని అందుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 50వేల రూపాయలు జరిమానా ఉంటుందని అన్నారు. బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, వారికి అన్ని రంగాల్లో రాణించే విధంగా సహకరించాలని పేర్కొన్నారు. అమ్మాయిలకు ప్రభుత్వం ద్వారా చాలా సంక్షేమ పథకాలు ఉన్నాయని వాటన్నిటినీ సద్వినియోగం పరుచుకునే విధంగా మనందరం కూడా వారికి అవగాహన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మమ్మ, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ సబిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఈదమ్మ జాతరకు బందోబస్తు ఏర్పాటు చేయాలంటూ వినతి

**పాన్‌గల్ జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రతి ఏటా వైభవంగా నిర్వహించే ఈదమ్మ జాతరలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు కల్పించాలంటూ స్థానిక ఎస్సై శ్రీనివాసులుకు ఈదమ్మ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరిగే ఈదమ్మ జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఎస్సై శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి ఇలాంటి చెడు మొదలు ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో పూజారి నాగన్న, కమిటీ సభ్యులు కుమ్మరి బాలస్వామి, కుమ్మరి రాములు,కుమ్మరి నాగేంద్రం, బుచ్చయ్య నాగేశ్వర్, ఆనందం, వెంకటయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కుంట వీధి క్రికెట్ లీగ్ మ్యాచ్‌ను ప్రారంభించిన డికె.స్నిగ్ధా రెడ్డి

**గద్వాల జనవరి 30 ప్రభాతవార్త:** శ్రీ శ్రీ గుంటి చెన్నకేశవ స్వామి జాతర సందర్బంగా బండల పాండు యూత్ ఆధ్వర్యంలో 33,34 వ వార్డులు తెరు మైదానంలో కుంట వీధి క్రికెట్ లీగ్ సీజన్ 1 టోర్నమెంట్‌ను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్నిగ్ధా రెడ్డి ప్రారంభించారు. ముందుగా బండల లెవన్ ,కేవస్ ఈవెంట్ హాల్, పిటిఎన్ ఫాంటర్స్, సంస్కార్ స్కూల్, లడ్డు లయన్స్ కెవన్స్ ట్రావెల్స్,టీం టీ షర్ట్స్‌ను డికె. స్నిగ్ధా రెడ్డి, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి,వెంకట రాములతో కలిసి లాంచింగ్ చేశారు. ఈ సందర్బంగా డికె.స్నిగ్ధా రెడ్డి మాటాడుతూ మానసిక ఉల్లాసం కోసం శారీరక దృఢత్వంకోసం క్రీడలు అవసరమన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిగా ప్రదర్శించి ఆడాలన్నారు. సీనియర్ నాయకులు దేవాదాసు, గీత రెడ్డి, తరుణ్, లడ్డు రాజు,టోర్నమెంట్ ఆర్గనైజర్లు తెలుగు కేశవ్ ,మని ,రామకృష్ణ, నవీన్, మహేష్ ఉన్నారు.

# మహాత్ముడికి ఘన నివాళి



గాంధీజీకి నివాళి అర్పిస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**అమరచింత జనవరి 30 ప్రభాతవార్త:** దేశ స్వతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ బ్రిటిష్ లకు వ్యతిరేకంగా అహింస ద్వారా దేశానికి స్వతంత్రం తెచ్చిన మహోన్నత వ్యక్తి అని మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్‌వాకిటి శ్రీహరి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్బంగా గురువారం అమరచింత పట్టణంలోని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరా జుగౌడ్ తో కలిసి బస్టాండులో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పోసిరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు తౌఫిక్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కుమార్, పెద్ద బాలరాజ్,అషు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ జనవరి 30 ప్రభాతవార్త:** తెల్లవాడి జాతి వివక్ష, అంటరానితనంపై సత్యాగ్రహం చేసిన మహనీయుడు మోహన్ దాస్ కరణ్ చంద్ గాంధీ అని మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ లు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి, గాంధీ చౌక్ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి 77వ వర్ధంతి సంద ర్బంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, నపర్తి జిల్లాయూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాహుల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిరెడ్డి, బాలరాజు, వెంకటేష్, క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న, నందిపేట తిరుపతయ్య, తేజ, వెంకటేష్, పట్టణ యువ నాయకులు చిరంజీవి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేర్ జనవరి 30 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణ కేంద్రంలోమున్సిపల్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గంధంరాజశేఖర్, యుగంధర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, రమణ, సత్యనారాయణ, రాములు, షకీల్, మొతే రాములు, రామన్‌గౌడ్, కె రాము పాల్గొన్నారు.

**భూత్పూర్, జనవరి 30, ప్రభాతవార్త:** గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం భూత్పూర్‌లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ సలహాదారు అన్వర్ పాష,రాష్ట్రకార్యదర్శులు అబుబాకర్ సిద్ధిఖీ ,రాంరెడ్డి,జిల్లా కార్యదర్శి వెంకటనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,ఆగిరి రవి పాల్గొన్నారు.

**కొత్తకోట జనవరి 30 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, వైద్య సిబ్బంది కలిసి జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అయనవిగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా నాయకులు మహాత్మాగాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సిడిసి చైర్మన్ పాపయ్య చంద్రశేఖర్ రెడ్డి, వైద్యాధికారి లక్ష్మి, సూపర్వేజర్ ప్రమీల, జిల్లా కార్యదర్శి ఎన్ జేబోయోజ్, మండల అధ్యక్షులు బీమపల్లి, మాజీ జడ్పీటీసీ బాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, వేముల శ్రీనివాస రెడ్డి, మిషేక్, పాలక మండలి సభ్యులు వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి,సంధవెంకటేష్,జెసిబి రాములు, గోకరయ్య, సలీం,హెజాజ్ అలీ ,కృష్ణ, శాంతయ్య,ఏసుబాబు, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, మొద్దు నవీన్, దిలీప్, బాలరాజు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులుముస్తఫా, ఆర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త:** జాతిపితామహుడు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూరులో గణిత కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రవి శేఖర్, బంధం పరమేశ్వర ప్రసాద్, తాహేర్ పాష, కట్ట మల్లారెడ్డి, నీలం శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మక్తల్, జనవరి 30 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా గురువారం మక్తల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద గల ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు వేరు వేరుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా గురువారం మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి గ్రామంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుంకన్న, కాంగ్రెస్ నాయకులు మధు నాయుడు, నర్సి రెడ్డి, నాగరాజు,అల్లా బకాష్,తిరుమల్, పుల్లారెడ్డి, తిరుపతి,నరసింహ,మహేష్, చారి, రవీంద్ర బాబు, చాగపురం అల్లాబ కాష్ పాల్గొన్నారు.

**కొల్లాపూర్, జనవరి 30 ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్బంగా శ్రీవాణి విద్యానికేతన్‌లో ఇందిరా గాంధీ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రంగినేని జగదీశ్వరుడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వెంకటస్వామి,న్యాయవాది మధు సూదన్, జమీల్ అహ్మద్ ఖాన్, జుబేర్ ఖాన్, జూపల్లి నాగేంద్రం, రాముయాదవ్,గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఆర్యవైశ్య పట్టణ, మండల సంఘం, అవోప సంఘాల, వాసవి క్లబ్, క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్, ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసశేఖర్, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండరు కృష్ణయ్య, వీరష్, అప్పయపల్లి శీను, కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, సంఘం సభ్యులు నీలలింగం, జి.శ్రీనివాసులు, మోహన్, రాఘవేందర్, అవోప అధ్యక్షులు సతీష్ గుప్త, సంఘం సభ్యులు గౌవరయ్య, నర్సింహ్మయ, ప్రసాద్ ఉన్నారు.

**కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ...**













సత్య, అహింస మార్గాలే జాతిపిత ఆయుధాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో నెలకొల్పిన మహాత్మాగాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసమార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలను అందిం చారు. గాంధీజీ సిద్ధాంతాలు, ఆచరణలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.మహాత్ముడి పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పారదర్శకంగా ముగిసిన వేలం



వేలంలో పాల్గొన్న పోలీసులు, వ్యాపారస్తులు

**వనపర్తి క్రైమ్ జనవరి 30 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో టైర్లు, ట్యూబులు, వాహనాల బ్యాటరీల వేలం పారదర్శంగా నిర్వహించినట్లు డిసిఆర్బి, డిఎస్పీ, ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం డిసిఆర్బి, డిఎస్పి ఉమామహేశ్వరరావు జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పాత వస్తువులు పాతజనరేటర్లు, కంప్యూటర్లు, ట్యాబ్‌లు, ఐరన్ బీరువాలు, ఐరన్ ర్యాక్‌లు, ఐరన్ మంచాలు, ఐరన్ బెంచీలు, ఐరన్ కుర్చీలు, ఫైబర్ కుర్చీలు, ఉడ్ టేబుళ్లు, పోలీసు పాత టెంట్లు, బ్యాటరీలు వివిధ రకాల (స్క్రాబ్)కు వేలం నిర్వహించారు. ఈ వేలంలో 35 మంది టెండర్ దారులు వేలంలో పాల్గొనగా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా వేలం నిర్వ హించగా వనపర్తి పట్టణానికి చెందిన కరీం. 1,33,000,వేల రూపాయలు వీటిని దక్కించు కున్నట్లు ఆయన వివరించారు. ఈ వేలంపాటలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూనికేషన్ ఎస్సై, అతీక్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దుం భారీ, జిల్లా పోలీసు కార్యాలయం స్టోర్, అసిస్టెంట్స్, సుదర్శన్, భరత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

◆ కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తిరుపతిరెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**మద్దూర్, జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన యం.సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ నడుముకు వెన్నెముక ఆపరేషన్ కావడంతో ఆసుపత్రి ఖర్చులకోసం సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం నుండి సాయిల్‌కు రూ.67500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంజూరైన చెక్కును గురువారం రోజు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన పిఎసిఎస్ చైర్మన్ నర్సిములుకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, నిడ్జింత తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సర ఫలితాలు విడుదల



డిగ్రీ ప్రథమ సంవత్సర ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, జనవరి30 ప్రభాతవార్త:** డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పతిపత్తి) జడ్చర్లలో గురువారం పాలమూరు యూనివర్సిటీలో ప్రథమ సంవత్సర ఫలితాలను పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎన్.శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డి.చెన్నప్ప, బిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, పాలమూరు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి చెన్నప్ప, అడిషనల్ కంట్రోలర్ శాంతిప్రియ, ఎస్. విజయలక్ష్మి, బిఆర్ఆర్ కళాశాల పరీక్షల నియంత్రణాధికారి సులేమాన్, అడిషనల్ కంట్రోలర్ ఎల్. ప్రవీణ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నర్మద, అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, అధ్యాపకురాలు సురయ జబీన్ పాల్గొన్నారు.

## సత్యం,అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

**జడ్చర్ల, జనవరి 30 ప్రభాతవార్త :** సామజిక శాస్త్రం, యన్‌యస్‌యస్ ఆధ్వర్యంలో డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కళాశాల అధ్యాపకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చరిత్ర అధ్యాపకులు రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ స్వాతంత్ర సంగ్రామంలో సత్యం అహింసా అనే ఆయుధాల ద్వారా బ్రిటీషు వారినీ శాంతియుతంగా భారత దేశం నుంచి వెళ్ళేటట్లు చేసిన గొప్ప మేధావి అని, భారత స్వతంత్ర్య ఉద్యమంలో రౌలత్ చట్టం, జలియన్ వాలాబాగ్ సంఘటన,1920 లో చేపట్టిన సహాయ నిరకరణోద్యమం 1930 లో చేపట్టిన ఉప్పుసత్యాగ్రహం, 1942 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా బ్రిటీషు వారిని భారతదేశం నుంచి 1947 నాటికి వెళ్లగొట్టిన గొప్ప వ్యక్తిని అని కొనియాడారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత జనవరి 30, 1948 లో మరణించారని,ఆయన సేవలను విద్యార్థులకు తెలియజేసి, వారు సూచించిన సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాఘవేంద్రరెడ్డి, నర్సింలు, పుష్పలత, వెంకటయ్యనరసింహరావు,నాగరాజు,నందకిషోర్,శివ,కృష్ణవేణి,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**మక్తల్ టౌన్ జనవరి 30 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను తన నివాసంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా మక్తల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం ముందుగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం నివాసంలో భారీ సంఖ్యలో అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమాన నేతను పూల మాలలు, శాలువాలతో ఘనంగాసన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వెంటాడుతూ ప్రశ్నిస్తూనే ఉంటామని, కార్యకర్తలకుఏలాంటి ఆపద వచ్చిన ముందుంటానని,నాయకులు ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీలు, ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలి

◆రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి.బాల్ రెడ్డి

**వీపనగండ్ల జనవరి 30 ప్రభాతవార్త:** రైతులందరికీ రుణమాఫీ రైతు భరోసా వెంటనే అమలు చేయాలని రైతు సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో 2025నూతన సంవత్సర రైతు క్యాలెండర్ ను బస్టాండ్ దగ్గర రైతులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం వనపర్తి జిల్లాలో రైతు సమస్యల మీద నిరంతరంపోరాటం నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే రైతు సంఘం క్యాలెండర్‌ను తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని, పండించిన పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రైతు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఈశ్వర్, బాలస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, నవీన్,ఆర్ఎంపి శాంతయ్య,రైతులు నక్క విష్ణు, వెంకట్ స్వామి, సోడా వెంకటయ్య, సాయిబాబు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలి



ప్రభుత్వ ఆసుపత్రిలో కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల, జనవరి 30 ప్రభాత వార్త:** మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా కుష్ఠువ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ రాధిక అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి అమర వీరుల స్మారక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాధిక. వైద్య సిబ్బంది ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా. రాధిక మాట్లాడుతూ కుష్ఠువ్యాధి బాధితులు సకాలంలో చికిత్స పొందితే ఆ వ్యాధి నుండి నివారించుకోవచ్చని కుష్టువ్యాధి బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని వ్యాధిపై అపోహాలను ప్రజల్లో పూర్తిగా తొలగించి అవగాహన పెంచాలన్నారు. ఎవరికైనా చర్మంపై స్పర్శ కలగనప్పుడు దానిని కుష్ఠు వ్యాధిగా నిర్ధారించుకోవాలని సూచించారు. దానికి సంబంధించి వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోఎంపీ హెచ్ఈఓ శేఖర్,సూపర్ వైజర్లు,ఎంఎల్‌హెచ్ పిలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**మద్దూర్,జనవరి 30 ప్రభాతవార్త:**ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం కుష్ఠువ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి గ్రామంలో కుష్టువ్యాధికి సంబంధించి అవగాహన సదస్సులు చేయించాలని డా. సత్య ప్రకాష్, డా. సుమన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలనపై విమర్శలు తగవు

■ అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్

■ కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి: కాంగ్రెస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**బిజినేపల్లి, జనవరి30 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి విలువలను ఇవ్వాలని ప్రజా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్లపాటు రాష్ట్రాన్ని పందికొక్కు ల్లాగా దోచుకున్నారని విమర్శించారు. గిరిజన నాయకులు మాన్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజారంజక పరిపాలన కొనసాగిస్తుందని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీలో అంతా 420లే అని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు.అవినీతి మచ్చలేని నాయకులను, కాంగ్రెస్ పార్టీని విమర్శించే వారు తమ స్థాయిని గుర్తు చేసుకోవాలన్నారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి మాట్లాడుతూ రైతు ప్రభుత్వంగా రైతులకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అన్నారు. రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, సన్న వడ్లకు 500 రూపాయలు అదనంగా బోనస్ చెల్లించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిది అన్నారు. ప్రజాపాలన పేరుతో నిరుపేదలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇచ్చి హామీలను నెరవేరుస్తూ పేదల కు దగ్గరైన ప్రజల పార్టీ కాంగ్రెస్ అన్నారు.బూటకపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అహంకారానికి ప్రజాస్వామ్యానికి మధ్య పోరాటంలో గెలుపు ప్రజాస్వామ్యం వైపే నిలుస్తారన్నారు. పదేళ్ల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు, పేదలకు ఇండ్లు ఇవ్వలేని నాయకులు గురివిందసామెతలు వల్లించడం సరికాదని విమర్శించారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముక్తార్ పాషా, కత్తె ఈశ్వర్,శ్రీశైలం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాల్య నాయక్ ,నజీర్, కల్లు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

**సురక్షితంగా గమ్యస్థానాలు చేరండి : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి**



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి

**బాలానగర్, జనవరి 30 ప్రభాతవార్త:** బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి హాజరయ్యారు. పెద్దాయపల్లి చౌరస్తా నుంచి రంగారెడ్డి గూడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు జరిగే ప్రమాదాలలో ఎక్కువగా హెల్మెట్ ధరించనివారే మరణించారని, అందుకే ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించి, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను డ్రైవింగ్ చేయాలన్నారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమన్నారు. భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున గౌడ్, ఎస్సైలు తిరుపాజీ, రవి నాయక్, కౌశిక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎస్టీసెల్ భద్రునాయక్, ఓబిసి మండల అధ్యక్షులు పొట్లపల్లి యాదయ్య, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల జనవరి 30 ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ ఆశయం మేరకు కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి, అమరవీరుల స్మారక దినోత్సవంలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహాత్మాగాంధీ ఆశయాల మేరకు కుష్ఠు బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని, సమాజంలో వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలని అన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను గౌరవిస్తూ, కుష్టు వ్యాధి బాధితులకు మద్దతుగా, వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ప్రతిజ్ఞ గావించారు. సమాజంలో ఎవరైనా చర్మంపై స్పర్శ కోల్పోయి మచ్చలు కలిగి ఉంటే, వాటిని తాకినప్పుడు నొప్పి కలగనప్పుడు దానిని కుష్ఠు వ్యాధిగా నిర్ధారించాలన్నారు. కుష్ఠు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వ్యక్తులుఉంటే, వారిపట్ల శ్రద్ధ వహించి వారికి సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలో పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు అందించాలన్నారు.వ్యాధిగ్రస్తులను సొంత కుటుంబ సభ్యుల్లాగా భావించి, వారికి అవసరమైన సలహాలు అందించి చికిత్సలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. వారిపట్ల ఎలాంటి వివక్ష చూపరాదని, ఆత్మగౌరవాన్ని భంగం కలిగించకుండా వారితో ప్రవర్తించాలని కోరారు.కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం చేయదగినదని, సకాలంలో చికిత్స పొందితే అంగవైకల్యాన్ని నివారించవచ్చన్నారు. కుష్ఠు వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన పెంచే విధంగా సందేశాలను విస్తృతంగా ప్రచారం చేస్తాను. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్ఠు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, ఏ.ఓ వీరభద్రప్ప, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 3 నుండి 22 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగాపకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్మీడియట్ (వొకేషనల్) మొదటి,రెండవ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు మధ్యాహ్నం 2గం.ల నుండి సాయంత్రం 5.00 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు 36 పరీక్ష కేంద్రాల్లో, వొకేషనల్ ఇంటర్‌ప్రాక్టికల్ పరీక్షలు 13 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు 8392 మంది,వొకేషనల్ ఇంటర్మీడియట్ విద్యార్థులు మొదటి సంవత్సరం 1996 మంది,రెండవ సంవత్సరం 1721 మంది ప్రాక్టికల్ పరీక్షలకుహాజరు కానున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షకు జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని,అలాగేనిరంతర విద్యుత్,త్రాగునీరు ఏర్పాటు చేయాలని పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఆశా వర్కర్‌ను వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్టీసి బస్సులు పరీక్షల రూట్స్‌లలో నడపాలని విద్యార్థులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడ కుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ల్యాబ్‌లలో,కారిడార్‌లో సి.సి.కెమెరాలుఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి రాములు,ఆర్‌డిఓ నవీన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి కౌసర్ బేగం, ఆర్టీసీ, పోస్టల్, పోలీస్, విద్యుత్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**మాగనూరు, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ ఎం.ఆంజనేయులు, చైర్మన్ లయన్ రవికుమార్‌గౌడ్ పిఆర్‌టియు టిఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి సౌజన్యంతో 8వ ,9వ, 10వ తరగతి విద్యార్థులకు అగ్నివీర్, సోల్జర్, నర్సింగ్ అసిస్టెంట్, ట్రేడ్‌మెన్ ,నేవీ, ఎయిర్ ఫోర్స్, ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ క్యాలెండర్, పారామిలిటరీ,తదితర రంగంలో ఉన్న అవకాశాల గురించి వివరించి విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు సరైన మార్గంలో వెళ్లేందుకు వారియర్స్ డిఫెన్స్ అకాడమీ వారు ఎల్లవేళలా ఉండి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ రాకేష్, వెంకటేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తిలో మొక్కలే మేటి



విద్యార్థులకు పవర్ ప్రజంటేషన్ ఇస్తున్న దృశ్యం

**జడ్చర్ల, జనవరి 30 ప్రభాతవార్త:** స్థానిక డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల, జడ్చర్ల, వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బిఎసి, బిజెడ్‌సి విద్యార్థులకు మొక్కలు ఆహార ఉత్పత్తి అనే అంశంపైన విస్తృత ఉపన్యాసాన్ని (ప్రత్యేక ఉపన్యాసం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్‌నగర్ నుండి పి. శ్రీనివాసులు, వృక్షశాస్త్ర సహాయాచార్యులు పాల్గొని విద్యార్థులకు కూలంకశంగా ఆహార ఉత్పత్తి లో మొక్కల పాత్రపై వివరించారు.ఈ సందర్భంగా మొక్కలు ఆహారాన్ని తన పత్రంలో ఎలా తయారు చేసుకుంటాయి అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజంటషన్ ద్వారా కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఆహార ఉత్పత్తిలో సూర్యకాంతి ఆవశ్యకత, నీటి పాత్రతో పాటుగా అందులో జరిగే జీవన క్రియలను సోదాహరణంగా తెలిపారు. ఆహారఉత్పత్తిలో కీలకంగా పాల్గొనే ఎంజైములు, రసాయనాలు తదితర అంశాలను విశదీకరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.నర్మద,అధ్యాపకులుడా. సదాశివయ్య, లత 200మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వృక్షశాస్త్ర విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్‌డా.జి.సుకన్య అభినందించారు. అధ్యాపకులు శ్రీనివాసులును ఘనంగా శాలువా, పర్యావరణహిత బొకేతో సత్కరించారు.

## పరీక్షలపై ప్రేరణ సదస్సు

**రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ**

**చిన్నంబావి, జనవరి 30 ప్రభాతవార్త :** విద్యార్థులకు పరీక్షల పట్ల ఉండే భయాందోళనను తొలగించడానికి ప్రేరణ సదస్సు నిర్వహిస్తున్నట్లు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ప్రకటన తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ పాఠశాల,కళాశాలవిద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని,విద్యార్థులకు యువతలో మానసిక ధైర్యాన్ని నింపేందుకు పదవ,ఇంటర్,డిగ్రీ,పీజీ విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎంవిఎన్ కశ్యప్‌చే ప్రేరణ సదస్సును ఫిబ్రవరి 6వ తేదీ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్,సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుజిల్లా విద్యాధికారులు రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ పాల్గొననున్నారని నియోజకవర్గ పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు యువకులు కొల్లాపూర్ మినీ స్టేడియంలో నిర్వహించే సదస్సులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కొత్తపల్లి నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభోత్సవం

**మద్దూర్, జనవరి 30 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండల నూతన ఎంపీడీవో కార్యాలయం ని జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ప్రారంభించారు. కొత్తపల్లి మండలప్రజలకు అందుబాటులో ఉండటానికి ఈ కార్యాలయం ప్రారంభించడం జరిగిందని జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా అన్నారు. మద్దూర్ ఎంపీడీవో నర్సింహారెడ్డికి కొత్తపల్లి ఎంపీడీవోగా ఇంఛార్జిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దు బీములు, మద్దూర్ సింగిల్ విండో చైర్మన్ నరసింహ, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నిడ్జింత మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పదవి విరమణ

**మద్దూర్ జనవరి 30 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేణివట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా మద్దూర్ మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి కాక ముందు ఆర్మీలో దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన కొనియాడారు. ఆర్మీలో కూడా పదవి విరమణ చేసి అనంతరం తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవి విరమణ చేయడం ఎంతో గర్వకారణమని,ఈ సందర్భంగా ఆయన అన్నారు. రేనివట్ల గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవ ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఓ, మద్దూర్ ఎంపీడీవోనరసింహారెడ్డి, జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఆయాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా నూరుల్ నజీబ్

**భూత్పూర్, జనవరి 30, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా నూరుల్ నజీబ్ గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు.మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత నూరుల్ నజీబ్ తొలికమిషనర్‌గామూడేళ్లపాటు కొనసాగారు.వర్క్ ఈజ్ వర్షిప్‌గా వర్క్ మైండెడ్‌గా పనిచేసే నూరుల్ నజీబ్‌తన నిబ్బద్ధత కఠోర శ్రమతో తన సర్వీసులో మున్సిపాలిటీని రెండు మార్లు జాతీయ స్థాయిలో,రాష్ట్రస్థాయిలో అవార్డులుదక్కించారు. ప్రభుత్వ మారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగా,ఇక్కడి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ప్రోద్బలంతో ఎమ్మెల్యే సిఫార్సు మేరకు నూరుల్ నజీబ్ తిరిగి రెండోసారి భూత్పూర్ మున్సిపల్ చైర్మన్‌గా నియమితులయ్యారు.ఈ మేరకు నూరుల్ నజీబ్ బుధవారం రాత్రి నియామకపు ఉత్తర్వు అందుకుని గురువారం ఉదయం కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## శివాలయ అభివృద్ధికి విరాళాల సేకరణ

**నారాయణపేట టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలోని శివాలయ అభివృద్ధి కొరకు గురువారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన శివ స్వాములు విరాళాలను సేకరించారు. మరికొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చివిరాళాలను అందజేశారు. స్వచ్ఛందంగా ఇచ్చిన వారిలో ఈడిగి అశోక్‌గౌడ్ రూ. 50 వేలు, బంక చంద్రశేఖర్ రూ.11 వేలు, కాత్రే కనకప్ప రూ. 25 వేలు, ఆనంద్ రూ. 5 వేలు, ఎరుకలి నరసింహులు రూ. 5వేలు అందజేశారు. గురుస్వామి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడిచినప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.శివ స్వాములు,నవీన్‌గౌడ్, ప్రశాంత్, వెంకటేష్, మహేష్, కనకప్ప, లింగప్ప సురేష్, డి.శివ,నరేందర్,వై.శివలతోపాటు కన్నెస్వాములు పాల్గొన్నారు.

## ఊర పందుల బెడదను అరికట్టాలి

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభతవార్త:** మండల కేంద్రంలో ఊర పందుల స్వైర్య విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, వాటి బెడదను అరికట్టి రక్షణ కల్పించాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. విచ్చలవిడిగా వీధుల్లో పందులు తిరగడంతో పాటు చిన్నారులపై దాడి చేస్తున్నాయని వాటిని వెంటనే గ్రామ శివారు ప్రాంతాలకు పంపించాలని కోరారు. ఊరపందులను గ్రామ శివారు ప్రాంతాలకు తీసుకెళ్లాలనిఆదేశాలు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఒకవేళ పందులను ఊర్లో నుంచి బయటకు తీసుకెళ్ళకపోతే వారిపై పంచాయతీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు మిద్దె రాములు, కత్తె ఈశ్వర్, బుచ్చయ్య, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో అధికారుల తనిఖీలు

**బిజినపల్లి, జనవరి 30 ప్రభతవార్త:** మండల శివారులోని వృద్ధాశ్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రవణ్ కుమార్‌లు సంయుక్తంగా సందర్శించారు.ఆశ్రమంలోని వంట గది, స్టోర్‌రూం, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. అనంతరం వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది ఆశ్రమంలో సౌకర్యాలు, భోజన వసతులు ఎలా ఉన్నా యని తెలుసుకున్నారు.వృద్ధాశ్రమంలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సరుకులు, స్టోర్ రూంలను పరిశీలించి రికార్డులను వారు తనిఖీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నుండి వృద్ధాశ్రమానికి నిధుల విడుదల తదితర అంశాలను వారు పరిశీలించారు. అంతకు ముందు డిఇఓ పాలెంఉన్నత పాఠశాలనుసందర్శించి 10వతరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు.రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆదేశించారు.

## ఊర కుక్కల దాడిలో 17 గొర్రెల మృతి

**బాలానగర్, జనవరి30 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో గురువారం ఊర కుక్కల దాడిలో 17 గొర్రెలు మృతిచెందగా ఏడు గొర్రెలు గాయ పడ్డాయి. గ్రామస్తుల వివరాల మేరకు,గ్రామానికి చెందిన నరసింహ, శ్రీశైలం గొర్రెల మంద నుండి అల్పాహారం కొరకు ఉదయం ఇంటికి రాగా ఊర కుక్కలు గొర్రెల మందలోకి ప్రవేశించి దాడి చేశాయి. చుట్టుపక్కల వారు కుక్కల దాడిని గమనించి తరిమి కొట్టి మిగతా గొర్రెలను కాపాడారు. కుక్కల దాడిలో రూ. లక్ష 50 వేలనష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**తెలకపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని స్థానిక ఎస్సై బి.నరేష్‌అన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత నియమాల మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరుతూ మండల కేంద్రంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ నడిపే వాళ్ళు ఖచ్చితంగా సీటు బెల్టు ధరించా లని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధీర్ , పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.